
విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
అతి తక్కువ సమయంలో ప్రజాదరణ పొందుతున్న
మన ప్రజాశక్తి తెలుగు దినపత్రికలో
అనుభవం, ఆసక్తిగల విలేకర్లు కావలెను
ఎటువంటి టార్గెట్లు లేవు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్
నియోజకవర్గ ఆర్.సి
మండల రిపోర్టర్
సంప్రదించండి : 9030320743

తెలుగు దినపత్రిక
# మన ప్రజాశక్తి
ప్రజాగళమే.. మా కలం
www. ManaPrajasakti.com
తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్




నల్గొండ | ఆదివారం | 26-7-2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:299 | పేజీలు: 8 | వెల: రూ.4/-



అగ్రరాజ్యంలో
## నీటి గండం

■ ఏడాదికి సరిపడా నీటి నిల్వలు మాత్రమే ఉండటంతో ఎమర్జెన్సీ పరిస్థితి
■ భారీ పరిశ్రమల వల్ల నీటి వినియోగం పెరిగి కొరత తీవ్రతరం

ఇంటర్నెట్ న్యూస్,జూలై25

అగ్రరాజ్యం అమెరికాలో ఊహించని సంక్షోభం ముంచుకొస్తోంది. టెక్సాస్ రాష్ట్రంలోని కార్పస్ క్రిస్టీ అనే నగరం తీవ్రమైన నీటి కొరతతో అల్లాడుతోంది. సుమారు 3 లక్షల మందికి పైగా జనాభా ఉన్న ఈ తీర ప్రాంత నగరం, ఆధునిక అమెరికా చరిత్రలో నీళ్లు పూర్తిగా అడుగంటిన తొలి నగరంగా నిలిచే ప్రమాదంలో ఉంది.





విద్యా శాఖ, ఐటీ శాఖల మంత్రులుగా
# జెన్ జీలే ఉండాలి

■ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపుతాం
■ 58 ఇంచుల ఛాతీని జెన్ జీ ఓడించింది..
■ చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించాలి
■ మార్పు తెలంగాణ నుంచే: పీసీసీ చీఫ్
■ క్యాండిల్ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 25

చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేంకు ఆగస్టు మొదటివారంలో అసెంబ్లీ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే, ఎంపీగా పోటీచేసే వయసు 21ఏళ్లుగా ఉండాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని ప్రకటించారు. జంతర్ నుంచే జెన్ జీ పార్లమెంట్‌కు వెళ్లాలని, 58 ఇంచుల ఛాతీని ఓడించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి తో రాజీనామా చేయించారని రేంత్‌రెడ్డి అన్నారు. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోదల్చుకోలే దని స్పష్టం చేశారు. విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రులుగా జెన్‌జీలే ఉండాలని, ఈ సునామీ ఇంతటితో ఆగవద్దని సీఎం రేవంత్ పేర్కొ న్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీక్‌లకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జంతర్ మంతర్ నుంచి జెన్ జీ పార్లమెంటుకు వెళ్లాలని ఆకాంక్షించారు. రాజీవ్‌గాంధీ 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు 21 యేళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించా రని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన
# చర్యలు

■ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి
■ ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి
■ కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి

**గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుంది**



హైదరాబాద్,జూలై25,

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తునారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకరించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆంఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.



హర్మూజ్ జలసంధి వద్ద
## ఉద్రిక్తత


ఇంటర్నెట్ న్యూస్,జూలై25

గల్ఫ్ ప్రాంతంలో భద్రతా సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చింది. అత్యంత సమస్యాత్మకమైన హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ ప్రాంతీయ జలాల్లో 28 మంది భారతీయ నావికులతో ప్రయాణిస్తున్న ఒక ఎల్‌పీజీ ట్యాంకర్‌పై జరిగిన క్షిపణి దాడి కలకలం రేపింది. దాడికి గురైన మొజాంబిక్ పతాకంతో వెళ్తున్న 'దిశ' నౌకలోని భారతీయులందరూ క్షేమంగా ఉన్నట్లు ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

## హైదరాబాద్‌కు వర్ష సూచన..

హైదరాబాద్,జూలై25,

హైదరాబాద్‌లో రేపటి నుంచి వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 26 నుంచి 31 వరకు నగరంలో మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తర, పశ్చిమ, తూర్పు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



## ఉజ్జయిని మహంకాళి బోనాలు..

హైదరాబాద్,జూలై25

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో ఈరోజు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.



కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి
# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

■ కొద్ది గంటల్లోనే 'ఎక్స్' బయో నుంచి 'కేంద్ర మంత్రి' హోదా తొలగింపు
■ నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కీలక నిర్ణయం
■ దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా ఉండేందుకేనని వెల్లడి

న్యూఢిల్లీ,జూలై25



నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే ఆయన తన 'ఎక్స్' ఖాతా బయోలో మార్పులు చేశారు. తన ప్రొఫైల్ నుంచి "కేంద్ర విద్యాశాఖ మంత్రి" అనే హోదాను తొలగించి, ప్రస్తుతం తనను "సంబల్‌పూర్ ఎంపీ"గా పేర్కొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తగా తన వివరాలను [illegible] కొనసాగించారు. దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలోని అవకతవకలపై విద్యార్థులు నుంచి వెల్లువెత్తుతున్న నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు ఆమో దం లభించింది. ఈ సంద ర్భంగా సోషల్ మీడియా వేదిక గా స్పందించిన ఆయన దేశ వ్యతిరేక శక్తులు ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చేసుకుని గందరగోళం సృష్టించకుండా నిరోధించేందుకే తాను పదవి నుంచి వైదొలగినట్లు వెల్లడించారు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షలో అవక తవకలు జరిగినట్లు అంగీకరించిన ఆయన, బాధ్యత వహించేందుకు తాను ఎన్నడూ వెనుకాడబోనని స్పష్టం చేశారు.



సీజేపీ నిరసనలే లక్ష్యంగా
## పాక్ కుట్ర

■ సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాకిస్థాన్ ఫేక్ ప్రచారం
■ పాక్ సంబంధిత ఖాతాలను బ్లాక్ చేసిన ఢిల్లీ పోలీసులు

ఇంటర్నెట్ న్యూస్,జూలై25

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న 480 సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ ఖాతాలన్నింటికీ పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఇటువంటి తప్పుడు సమాచారంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం జరుగుతోందని వారు పేర్కొన్నారు.

ఆగస్టు నుంచి 'సంజీవని'..
# సద్వినియోగం చేసుకోండి

■ ఆగస్టు నుంచి ఏపీలో సంజీవని ఆరోగ్య పథకం అమలు
■ ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
■ వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
■ గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
■ పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు





అమరావతి,జూలై25

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు.

**సంజీవని.. సమగ్ర ఆరోగ్య వ్యవస్థ**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు.

# మాయ మాటలు చెబుతూ..మహిళా మెడలోంచి చైన్ ఎత్తుకెళ్లిన దొంగ అరెస్ట్

**- 9 తులాల బంగారం,బైకు స్వాధీనం వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ రమేష్**



**మిర్యాలగూడ, ప్రజాశక్తి:**

అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో చైన్ స్నాకింగ్ దొంగను పట్టుకున్న మిర్యాలగూడ పోలీసులు.శనివారం 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అడిషనల్ ఎస్పీ జి.రమేష్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు షేక్ నాగుల్ మీరా (27) నారాయణపూర్ గ్రామం పల్నాడు జిల్లా కు చెందిన వ్యక్తి మిర్యాలగూడ పట్టణంలో జూలై 12వ తారీకు తెల్లవారుజామున 1 టౌన్ పోలీసు స్టేషన్ పరిది హౌసింగ్ బోర్డ్ పివిఆర్ గార్డెన్స్ వెనుక గృహంలో ఉన్న మహిళను అడ్రస్ అడుగుతూ మెడలోని పుస్తెలతాడు బలవంతంగా లాక్కొని పరారైన నిందితుడు.సమాచారం మేరకు 1టౌన్ సిఐ ఎం.నాగభూషణరావు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉన్నత అధికారులకు సమాచారం అందించాడు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ డిఎస్పి పర్యవేక్షణలో 1టౌన్ పోలీసులు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా అతి తక్కువ సమయంలోనే ఆంధ్ర రాష్టానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు.జూలై 25 తారీఖున మధ్యాహ్నం సదరు వ్యక్తి హనుమాన్ పేట ఫ్లైఓవర్ దగ్గర మరొక దొంగతనం చేస్తున్నగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. నిందితుడి నుండి బంగారపు పుస్తెలతాడు ( 2), యాక్టీవ్ బైక్, సెల్ ఫోన్ స్వాధీనం. నిందితునిపై గతంలో ఏపీ,తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో చోరీలు, చైన్ స్నాకింగ్ పలు సెక్షన్ల పై కేసులు నమోదు. నిందితుడు పలుమార్లు జైలుకు వెళ్లి రావడం అదే పనిగా దొంగతనాలు చేయడం. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు శనివారం నిందితుని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.కేసును చాకచకంగా వ్యవహరించి ప్రతిభ కనబరిచిన ఎం.నాగభూషణరావు సీఐ, ప్రవీణ్ కుమార్ ఎస్సై, వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ శ్రీను వెంకటేశ్వర్లు హుస్సేన్ వీరబాబు నరసింహ ప్రసాద్ లను అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రెసిడెన్షియల్ స్కూల్ వసతి గృహం, లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**డోర్నకల్ /మరిపెడ మన ప్రజాశక్తి జూలై 25:-**





మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించి సార్, సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు, ఎనమ్రేషన్ ఫార్మ్స్ పంపిణీ చేసి తిరిగి బిఎల్ఓ కు రాణి వాటి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి డిజిటలైజేషన్ చేయాలని, ప్రతి ఇంటింటికి తిరిగి వారి యొక్క వివరాలు తీసుకోవాలన్నారు, అందుకోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్వో లు, సూపర్వైజర్లు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే ఆగస్టు మూడు లోపు ఫార్మ్స్ సమర్పించాలని ఆదేశించారు,అనంతరం మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న (నరసింహుల పేట) సాంఘిక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల, వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడారు, అనంతరం తరగతి గదులు, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు అందుతున్న విద్యా సౌకర్యాలు, డైట్ మెనో గురించి ఆరా తీశారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఖచ్చితమైన డైట్ మెనో ను అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టు పై అవగాహన పట్టు వచ్చే విధంగా విద్య బోధనలు అందించాలని, ఇంగ్లీష్ నాలెడ్జ్ కూడా విద్యార్థులకు అందించాలని, ఉపాధ్యాయుల హాజరు శాతం కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్, లపై అవగాహన ఉండేవిధంగా చూడాలని తెలిపారు, పిల్లలకు, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, బాలికల యొక్క ఆరోగ్య మానసిక స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు, ఏలాంటి సమస్యలు ఉన్న తక్షణమే తమ నోటీసు తీసుకురావాలని తెలిపారు,

# పంట మార్పిడితోనే రైతులకు, సమాజానికి మేలు..



**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

**డోర్నకల్ /మరిపెడ మన ప్రజాశక్తి జూలై.25-**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గిరిజన రైతు బాదావత్ వీరన్న బుజ్జి దంపతుల పొలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పెసర విత్తనాలు వేసి పంట మార్పిడి విధానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు అవసరమైన సలహాలు అందించాలని ఆదేశించారు.వాతావరణ మార్పులు, అకాల వర్షాలు మరియు 'సూపర్ ఎల్-నినో' వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి రైతులందరూ పంట మార్పిడి పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కేవలం వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా పప్పు దినుసులు, నూనె గింజలు కుసుమ ఆయిల్ పామ్, నువ్వులు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలి. ప్రతి రైతు తమ భూమిని భాగాలుగా చేసి వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలు పండించాలన్నారు. జిల్లాలో నూతన ప్రాజెక్ట్ ద్వారా ప్రతి గ్రామంలో అన్ని రకాల పోషకాహార పంటలు పండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలోని యానిమల్ హెల్త్ క్లినిక్స్ సౌకర్యాన్ని ఉపయోగించి, కుక్కల మాదిరిగానే కోతులకు కూడా 'స్టెరిలైజేషన్' చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని అన్నారు. అధిక యూరియా, పురుగుమందుల వాడకం వల్ల ఆహారంలో పోషకాలు తగ్గి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందని. రైతులు సామాజిక బాధ్యతతో ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఆరోగ్యకరమైన పంటలను పండించాలి. తక్కువ రసాయనాలు వాడే రైతుల ఉత్పత్తులకు నగరాల్లో మంచి మార్కెటింగ్ కల్పిస్తామని అన్నారు.అవసరం లేని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి వేల కోట్లు వెచ్చించే బదులు, ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, మంచి పాఠశాలలు, కళాశాలలు నిర్మించుకోవచ్చని కలెక్టర్ అన్నారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచించి, ప్రభుత్వానికి సహకరిస్తూ లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు.పంట మార్పిడి అవగాహన కార్యక్రమంలో భాగంగా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగళూరు వారిచే రూపొందించబడిన నల్ల తామర పురుగులు తట్టుకునే అర్క తేజస్వి రకం విత్తనాలను రైతులకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతి మీద పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మధ్య తెలంగాణ మండలి జిల్లాలకు సంబంధించి మిరప సాగు గురించి పరిశోధనలు జరుపుతున్న ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల వారిచే ఈ రకాన్ని 2022 సంవత్సరం నుండి రైతుల క్షేత్రాలు లో సాగు చేయించి ఎకరానికి 40 క్వింటాల్ వరకు మిరప దిగుబడి సాధించడం జరిగింది. 2026 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 250 ఎకరాలలో ఈ రకం విత్తనాన్ని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ విత్తనాల పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో డా.ప్రశాంత్ ప్రధాన శాస్త్రవేత్త, మల్యాల వారు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు పి .మురళి, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ ప్రశాంత్ , కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, ఉద్యాన శాస్త్రవేత్త ఎల్ సుహాసిని, వ్యవసాయ అధికారులు వీరా సింగ్, శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచ్ లచ్చుపతి, మరిపెడ మున్సిపల్ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి, తాసిల్దార్, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు,ఉద్యాన అధికారులు శాంతిప్రియ, తదితరులు పాల్గొన్నారు

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి-- యువత పోరాట విజయమే: డివైఎఫ్ఐ



**నల్లగొండ, జులై 25 (మనప్రజాశక్తి):**

నల్గొండలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరిగిన పేపర్ లీక్‌ల కారణంగా విద్యార్థులు ఎదుర్కొన్న తీవ్ర అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం నిరంతరం పోరాడిన విద్యార్థులకు, యువతకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అభినందనలు తెలియజేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించిన అణచివేత చర్యలు, లాఠీచార్జీలు, అక్రమ నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొంటూ విద్యార్థులు, యువత దేశవ్యాప్తంగా ఐక్యంగా సాగించిన ఉద్యమం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. వివిధ ప్రజాస్వామ్య, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల మద్దతుతో సాగిన ఈ పోరాటం యువతలోని చైతన్యాన్ని, పట్టుదలను ప్రతిబింబించిందన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డివైఎఫ్ఐ స్వాగతిస్తోందన్నారు. అయితే దేశవ్యాప్తంగా పదేపదే జరుగుతున్న పరీక్షల పేపర్ లీక్‌లకు ప్రధాన కారణంగా నిలుస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను వెంటనే రద్దు చేసి, పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన నూతన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ఇకపై సహించబోమని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని మల్లం మహేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్, మండల కార్యదర్శి కండె యాదగిరి, పట్టణ నాయకులు మాదాసు రావణ్, మేడి కిరణ్, కార్లపూడి రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ లో ఘనంగా నిర్వహించిన పేరెంట్స్ డే కార్యక్రమం



**మేడ్చల్ / పెట్ బషీరాబాద్ జూలై 25 (మన ప్రజాశక్తి)**

పాఠశాలల్లో పేరెంట్స్ డే (తల్లిదండ్రుల దినోత్సవం) అనేది పిల్లలు తమ తల్లిదండ్రుల ప్రేమ , త్యాగాలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల మధ్య సంబంధాలను మెరుగుపరచుకోవడానికి జరుపుకునే ఒక ప్రత్యేక వేదిక అని నారాయణ పాఠశాల సుచిత్ర బ్రాంచ్ లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జే హేమలత అన్నారు. విద్యార్థులను పుస్తక జ్ఞానానికే పరిమితం చేయకుండా విద్యార్థులకు కుటుంబ విలువలు పోషించే దిశగా ప్రతి సంవత్సరం పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలల ఏజీఎం పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరికీ తల్లిదండ్రులు దైవంతో సమానమని, వారు మనకు కనిపించే దేవుళ్ళని ఆయన అన్నారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో తమ పిల్లలతో సహా తల్లిదండ్రులు పాల్గొని వారి శుభాశీస్సులు పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ దీప్తి, వైస్ ప్రిన్సిపల్ ప్రతిభ , ఏవో చంద్రశేఖర్, పి ఇ టి శేఖర్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరైనారు.

# లక్ష్మాపురం గురుకులంలో నీటి కొరతకు పరిష్కారం..



**SDPI ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ అందజేత..**

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

లక్ష్మాపురం లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న నీటి కొరత సమస్యకు ాణూ× నాయకులు తక్షణ స్పందన చూపారు. పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారనే సమాచారం అందుకున్న వెంటనే, ాణూ× బృందం పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ాణూ× పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలకు వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారు.విద్యార్థులకు తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలు అందుబాటులో ఉండేలా చూడటం సమాజం మొత్తం బాధ్యత అని ాణూ× నాయకులు పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం మరియు మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగ్ డెమోక్రాట్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఆరిఫ్, ాణూ× నాయకులు నబీ రసూల్, రఫీ,నసీర్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆహ్వాన సంఘం సమావేశం..



### 9వ రాష్ట్ర మహాసభల విజయానికి సమష్టి కృషి చేయాలని నాయకుల పిలుపు..

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

అఖిల భారత రైతు కూలీ సంఘం 9వ రాష్ట్ర మహాసభల నిర్వహణ నేపథ్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలో ఆహ్వాన సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. నరసింహులు, రాష్ట్ర నాయకులు వి. మల్లికార్జున పాల్గొన్నారు.

సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అభ్యుదయవాదులు, ప్రజాస్వామిక వాదులు మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై మహాసభల విజయవంతం కోసం తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కేంద్రంలో జరగనున్న 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. రైతు–కూలీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఈ మహాసభలు నిలుస్తాయని పేర్కొన్నారు.

మహాసభల నిర్వహణకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**నేరేడుచర్ల, జులై 25 మన ప్రజాశక్తి**


కోదాడ డివిజన్ డిఎస్పీ. ఆర్. శ్రీనివాసరెడ్డి శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను,సీసీ కెమెరాల పనితీరును ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల సరఫరా వంటి విషయాలపై పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.



## నల్లగొండ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా కమలాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**నల్లగొండ టౌన్, జులై 25 (మన ప్రజాశక్తి ):**

నల్లగొండ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్ రెడ్డి గారిని ఏటిడిఓ శ్రీనివాస్ గారు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ గారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నూతన అధికారి కమలాకర్ రెడ్డి గారు కీలక పాత్ర పోషిస్తారని సక్రు నాయక్ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ రమావత్ మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేసే అధికారులు రావడం ఎంతో ఆనందకరమని, కమలాకర్ రెడ్డి గారి నాయకత్వంలో గిరిజన అభివృద్ధి శాఖ మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. నూతన అధికారికి ప్రజల సహకారం, మద్దతు లభించి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ మరింత ప్రగతి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొని కమలాకర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.



## నంద్యాలలో ఘనంగా మొబైల్ రికవరీ మేళా -- 594 ఫోన్లు బాధితులకు అందజేత..

**నంద్యాల (మన ప్రజాశక్తి):-**

నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఆరవ విడతగా నిర్వహించిన ప్రతిష్టాత్మక "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసిన 594 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు ?1,06,92,590/-గా ఉంది.

జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4189 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేయగా, వాటి విలువ ?7,95,87,519/-గా నమోదైంది. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ రికవరీ చర్యలు చేపట్టారు.



మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు విశాఖపట్నం, తూర్పుగోదావరి, నెల్లూరు,గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుండి ఈ మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగంగా మారిందని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ సమాచారం ఉండటంతో ప్రజలు తమ మొబైల్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలని



సూచించారు. మొబైల్ పోగొట్టుకున్న వారు వెంటనే జజు×= పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని లేదా 9121101107 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ~~~ సుస్మిత ~~~, అదనపు ఎస్పీ (అడ్మిన్) ఖాదర్ భాషా, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూలై 25.2026**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారులు కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగం వర్ధిల్లాలి , భారత రాజ్యాంగం ను కాపాడుకుందాం, అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని నినాదాలు చేశారు.



అనంతరం కొడారి వెంకటేష్ ను శాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మరియు మైనారిటీ సంఘాలకు చెందిన నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, బుచ్చాల స్వామి, పుట్ట వీరేష్ యాదవ్,



గుండె బోయిన సురేష్ యాదవ్, ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ఎండీ సానూర్ బాబా, ఎండీ జాకీర్, పల్లెర్ల వెంకటేష్, సిలివేరు రమేష్, నల్ల కృష్ణ, సున్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐ నల్గొండ కార్యాలయంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ)ల సేవలకు గుర్తింపుగా ఇన్‌కంబెన్సీ బోర్డు ఏర్పాటు

**నల్గొండ, జూలై 25 ( మన ప్రజాశక్తి):**

భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నల్గొండ డివిజనల్ కార్యాలయంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (నాణ్యత నియంత్రణ)గా పనిచేసిన అధికారుల సేవలను గుర్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఇన్‌కంబెన్సీ బోర్డును శనివారం ఆవిష్కరించారు. సంస్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (నాణ్యత నియంత్రణ) డా. రాఘవేంద్ర సింగ్ సంయుక్తంగా ఈ బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ కార్యాలయంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ)ల కోసం ఏర్పాటు చేసిన తొలి ఇన్‌కంబెన్సీ బోర్డు ఇదేనని తెలిపారు. ఈ పదవిని నిర్వహించిన పలువురు అధికారులు తమ నిబద్ధతతో జిల్లా ఖ్యాతిని పెంచారని



పేర్కొన్నారు. నాణ్యత నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేయడంలో, ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతమైన నిర్వహణలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ అధికారులు ప్రకాశ్, సజిత్ కుమార్, కలైసెల్వి తదితరులు డా. రాఘవేంద్ర సింగ్‌ను అభినందించారు.



గతంలో ఏజీఎం (నాణ్యత నియంత్రణ) బాధ్యతలు నిర్వహించిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సాంకేతిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, సంస్థ ఉద్యోగులు దిలీప్, సతీష్ రెడ్డి, గోపయ్య, రంజిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, జులై 25 (మన ప్రజాశక్తి ):**

నల్లగొండలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఇటీవల జరిగిన చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి వర్గం ఘన విజయం సాధించగా, ఆదివారం నూతన పాలకవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం అధ్యక్షుడిగా ముషం రవి (తండ్రి: సాంబయ్య) బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిప్రోలు రమేష్ (తండ్రి: పుల్లయ్య), కటకం వెంకటేశ్వర్లు, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కళ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, చేనేత కార్మికులు తమ శ్రమతో నేసే అద్భుతమైన వస్త్రాలు రాష్ట్రానికి దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి



హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, ఇతర ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న మంత్రి, సంఘాలు బలోపేతం కావడం ద్వారా కార్మికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలు పెంచడం, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించేలా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ముషం రవి మాట్లాడుతూ సంఘ సభ్యులతో పాటు చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులతో కలిసి సమష్టిగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్, వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. పలువురు సంఘ సభ్యులు, అభిమానులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. చర్లపల్లి చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం సమష్టి కృషితో మరింత అభివృద్ధి సాధించి చేనేత కార్మికుల సంక్షేమానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

మన ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
ప్రజాగళమే.. ఈ కలం
www.ManaPrajasakti.com
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

# రూ.65 కోట్ల మర్రిగూడ ఫ్లైఓవర్ ప్రారంభం..

### నల్గొండను సూపర్ సిటీగా తీర్చిదిద్దుతాం: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,జులై 25 ( మన ప్రజాశక్తి ) :**

నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సూపర్ సిటీగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మర్రిగూడ జంక్షన్ వద్ద రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించిన పైవంతెనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, మర్రిగూడ పైవంతెన పరిసరాలను హైదరాబాద్ తరహాలో చిత్రకళ, గోడచిత్రాలు, ప్రముఖుల చిత్రాలతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రజలకు సులభంగా గుర్తించేలా దిశా నిర్దేశక ఫలకాలు, పేరుపలకలు ఏర్పాటు చేయాలని రహదారులు--భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. పైవంతెన నిర్మాణంతో రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలు కూడా తగ్గుతాయని మంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.750 కోట్లతో బాహ్య వలయ రహదారికి ఆమోదం లభించిందని గుర్తుచేశారు. చర్లపల్లి, మర్రిగూడెం సహా పరిసర గ్రామాల్లో మట్టి రహదారులు లేకుండా అన్ని



చోట్ల సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.300 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి పంపినట్లు వెల్లడించారు. రైల్వే మార్గం వద్ద మరో పైవంతెన కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన రైతులకు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని మంత్రి చెప్పారు. పట్టణ తాగునీటి పథకానికి ఇటీవల ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, మరో రూ.290 కోట్ల నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నెల రోజుల్లో ఆమోదం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నల్గొండ నియోజకవర్గంలో ద్విమార్గ రహదారుల నిర్మాణంతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బ్రాహ్మణవెల్లెముల వద్ద చిన్న ట్యాంక్‌బండ్ అభివృద్ధి, బక్కతాయికుంట ఎగువ భాగంలో రూ.7 కోట్లతో చెరువు అభివృద్ధి పనులు, పట్టణ అవసరాలకు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నల్గొండ అభివృద్ధికి అవసరమైనన్ని నిధులు విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులను ద్విమార్గాలుగా విస్తరిస్తున్నామని మంత్రి వివరించారు. గతంలో మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలతో కలిపే విశాల రహదారులు లేకపోయాయని, ప్రస్తుతం ఆ లోటును భర్తీ చేస్తున్నామని చెప్పారు. నల్గొండ--దేవరకొండ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఇప్పటికే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇదే తరహా పనులు చేపట్టి రహదారులు--భవనాల శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అభివృద్ధితో పాటు విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ పెరిక స్వాతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, రహదారులు--భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్రే భరత్, జ్యోత్స్నా బిందు దంపతుల వితరణ

### వారధి ట్రస్ట్ ద్వారా ఇరువురు విద్యార్థినులకు విద్యాప్రోత్సాహకాల పంపిణీ

**జంగారెడ్డిగూడెం జూలై 25( మన ప్రజాశక్తి)**

జంగారెడ్డిగూడెం వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హైదరాబాదుకు చెందిన కుర్రే భరత్, జ్యోత్స్నా బిందు దంపతుల వితరణతో 25-26 సంవత్సర ఫలితాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఇరువురు విద్యార్థినులకు విద్యాప్రోత్సాహకాలు అందజేసే కార్యక్రమం శనివారం ఉదయం పాఠశాల ఆవరణలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పీ. పీ. రవికుమార్ అధ్యక్షతన జరిగింది. జంగారెడ్డిగూడెం నివాసి రాట్నాల లక్ష్మి,కుమార్తె జ్యోత్స్నా బిందు మరియు కుమార్తెలు వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ ద్వారా పలు సేవా కార్యక్రమాలకు దాతలుగా కొనసాగుతున్న క్రమంలో మరోమారు తమ దాతృత్వ హృదయం జ్యోత్స్నా బిందు తమ వ్యక్తిగత వితరణ ద్వారా చాటారు. ఈ మేరకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ముప్పిడి కుసుమ కు 10,000 ద్వితీయ స్థానం సాధించిన ఐనపర్తి గ్రేసీ కి 5,000 తమ వ్యక్తిగత వితరణతో అందజేశారు.సమావేశంలో ఇంచార్జి





ప్రధానోపాధ్యాయులు పీ. పీ. రవికుమార్ ప్రారంభోపన్యాసం చేసి సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిధిగా సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్, వారధి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాట్నాల లక్ష్మి మాట్లాడుతూ విద్యద్వారానే ప్రగతి సాధ్యమని అందుకు అనుగుణంగా తమ బిడ్డలు నలుగురినీ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దగలిగామని తమ కుమార్తె జ్యోత్స్నా బిందు ఈ పాఠశాల పూర్వ విద్యార్థినిగా ప్రతిభకు మరింత తోడ్పాటును అందిస్తూ ద్రవ్య రూపంలో బహుమతిని అందించడం సంతోషంగా ఉందని, తోడై నిలిచిన వలవల తాతాజీ మరియు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. దాత జ్యోత్స్నా బిందు మాట్లాడుతూ స్వర్గీయ కోడూరి రాఘవమ్మ, రామారావు జ్ఞాపకార్థం వారధి ట్రస్ట్ ద్వారా బాలికా విద్యకు మద్దతుగా ఈ సేవాకార్యక్రమంనిర్వహించామని, చదువు ఇచ్చే వెలుగు శాశ్వతమైనదని, విద్యాజ్యోతి అఖండంగా వెలగాలని తమ భర్త భరత్ సహకారంతో ఈ కార్యక్రమంనిర్వహించగాలిగామని అన్నారు.వలవల తాతాజీ మాట్లాడుతూ మంచి మనుసున్న దాతలకు, లబ్దిదారులకు మధ్య వారధిగా నిలుస్తున్నామని దాత జ్యోత్స్నా బిందు గత సంవత్సరం ఇదే పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల లో నిలిచిన ఇద్దరు బాలికలకు విద్యా ప్రోత్సాహకం అందజేసి వరుసగా రెండో సంవత్సరం ఈరోజు అందజేశారని వారధి నుండి దంపతులు ఇరువురికీ ధన్యవాదాలు తెలిపారు.

విద్యా స్ఫూర్తి నిలిపిన దాత దంపతులను పాఠశాల యాజమాన్యం సమావేశంలో సత్కరించి అభినందించారు

కార్యక్రమం లో వలవల మేరీ సుశీలా, శ్వేత బిందు, దీపు, కోడూరి కుమారి, ప్రసన్న మరియు జ్యోత్స్న బిందు కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు

# సామాన్యుడిలా ప్రజల్లో కలిసిపోయిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం జులై 25( మన ప్రజాశక్తి )**

జంగారెడ్డిగూడెంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో వంతెన కింద ఏర్పాటు చేసిన మొక్కజొన్న కండెల బండి వద్ద శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆగి, స్వయంగా మొక్కజొన్న కండెలను కొనుగోలు చేసి ఆస్వాదించారు.అనంతరం సమీపంలోని నిమ్మరసం బండి వద్దకు వెళ్లి నిమ్మరసం సేవిస్తూ, అక్కడి వ్యాపారులు, స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, చిరునవ్వులతో





పలకరిస్తూ కొంతసేపు గడిపారు.సామాన్య ప్రజలతో ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా కలిసిమెలిసి మెలగడం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గారి నిరాడంబర వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలిచింది.

# ప్రైవేట్ కంపెనీలపై హెచ్‌ఆర్‌సీకి అధికారం లేదు

### ప్రైవేట్ కంపెనీలపై హెచ్‌ఆర్‌సీకి విచారణ అధికారం లేదన్న హైకోర్టు
### హెచ్‌ఆర్‌సీ పరిధి ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితమని వెల్లడి
### వెల్స్ ఫార్గో కంపెనీ ఉద్యోగినుల వేధింపుల ఫిర్యాదుపై తీర్పు

**హైదరాబాద్,జూలై25,**

పని ప్రదేశంలో వేధింపులపై 'పోష్' చట్టం కిందనే ముందుకెళ్లాలని సూచన

ప్రైవేట్ కంపెనీలు, వాటి ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదులను విచారించే అధికారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు (హెచ్‌ఆర్‌సీ) లేదని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హెచ్‌ఆర్‌సీ పరిధి కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, వారి నిర్లక్ష్యానికి సంబంధించిన అంశాలకే పరిమితమని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో




పనిచేస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులు, తమకు పనిప్రదేశంలో వేధింపులు ఎదురయ్యాయని ఆరోపిస్తూ హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించారు. దీనిపై హెచ్‌ఆర్‌సీ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగ వివాదాలు, పనితీరు మదింపు వంటివి యజమాని, ఉద్యోగుల మధ్య ఉండే అంతర్గత వ్యవహారాలని ధర్మాసనం పేర్కొంది. ఇటువంటి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ప్రత్యేక చట్టపరమైన వేదికలు ఉన్నాయని తెలిపింది. ఆరోపణల తీవ్రతను బట్టి హెచ్‌ఆర్‌సీ తన అధికార పరిధిని విస్తరించుకోలేదని అభిప్రాయపడింది.ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల వంటి ఫిర్యాదులకు 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ చట్టం)' సరైన మార్గమని ధర్మాసనం సూచించింది. బాధితులు ఆ చట్టం కింద ఏర్పాటైన అంతర్గత కమిటీలను ఆశ్రయించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, హెచ్‌ఆర్‌సీ ముందు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను కొట్టివేస్తూ, కంపెనీ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. అయితే, బాధితులు ఇతర చట్టాల ద్వారా న్యాయం పొందేందుకు స్వేచ్ఛ ఉందని తీర్పులో పేర్కొంది.

# మంచినీళ్ల ప్యాకెట్ల ఉచిత పంపిణీ




**జంగారెడ్డిగూడెం జులై 25( మన ప్రజాశక్తి)**

భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో తాగునీటి ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేసే అదృష్టం మాకు కలగడం పూర్వజన్మ సుకృతం అని వాసవి క్లబ్ వనిత జంగారెడ్డిగూడెం గోల్డ్ అధ్యక్షురాలు భూమా విజయ అన్నారు. వాసవి క్లబ్ గోల్డ్ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు నాగసూరి బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గోకుల పారిజాత గిరి మహాగిరి ప్రదక్షిణ చేసే భక్తులకు తాగునీటి ప్యాకెట్లను సమకూర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలపై ఎంతో కొంత వెచ్చించి తోటి వారికి సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్ గోల్డ్ అధ్యక్షురాలు అత్యం జ్యోతి, సెక్రటరీ హేమలత, కోశాధికారి భూమ శ్రీలక్ష్మి, పూర్వ అధ్యక్షురాలు నాగసూరి మాధురి, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ మామిడి సురేష్, గ్రీటింగ్ కమిటీ చైర్మన్ సొలస శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు




# మట్టి ఆలయంలో పంచామృత అభిషేకం





**జంగారెడ్డిగూడెం జూలై 25( మన ప్రజాశక్తి)**

తొలి ఏకాదశి మహా పర్వదినం సందర్భముగా జంగారెడ్డిగూడెం మండలము, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానము నందు ఉదయం గం.08.00లకు ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆద్వర్యములో జరుపబడినది. ఈ కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రోజు మద్యాహ్నం గం.03.30 ని లవరకు శ్రీ స్వామి వారి ఆలయమునకు వివిధ సేవల రూపేణా రూ.3,42,668/- లు సమకూరినది. ఈ రోజు మద్యాహ్నం గం.3-00 వరకు విచ్చేసిన సుమారు 3407 మంది భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నదానము జరుపబడినది. శ్రీ స్వామి వారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ ధర్మ కర్తల మండలి అద్యక్షులు శ్రీ రాజాన సత్యనారాయణ గారు మరియు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

# జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ సెంటర్ ప్రారంభం






### ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి: చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం: జూలై 25 (మన ప్రజాశక్తి )**

జంగారెడ్డిగూడెం స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధ్యక్షత వహించారు.ముందుగా ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన కోవిడ్ సెంటర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాము కాటుకు గురైన టీడీపీ నాయకుడు బండారు వెంకటరావును పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు ధైర్యం, నమ్మకం, భరోసాఇచ్చేలా ఉండాలన్నారు. ఆక్సిజన్ నిల్వల ఏర్పాట్లపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న అవుట్ పోస్ట్ పోలీసింగు నిరంతరం పనిచేసేలా కృషి చేస్తానని ఆసుపత్రికి వచ్చిన పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ వజ్రకిరణలికు సూచించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలను ప్రభుత్వం నుంచి తెప్పించేందుకు లేఖ రాస్తామని చెప్పారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెట్లు నాటి పచ్చదనం పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ, ఐటీ శాఖల మంత్రులుగా జెన్ జీలే ఉండాలి

మొదటి పేజీ తరువాయి

21 యేళ్లకు ఒక సోదరిమణి త్రివేంద్రం మేయర్ అయ్యారని, సివిల్ సర్వీస్‌కు అర్హత 21 ఏళ్లు మాత్రమే అని తెలిపారు. 21 ఏళ్లకు మన తెలుగమ్మాయి శ్రీలక్ష్మి ఐఏఎస్ సాధించిందని, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య 22 ఏళ్లకు ఐఏఎస్ సాధించిందని, 32 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్ సాధించారని వెల్లడించారు.అసెంబ్లీకి పోటీ చేయడానికి మన దేశంలో 25 ఏళ్లు, రాజ్యసభకు 30 ఏళ్ల అర్హత పెట్టారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జర్మనీ, బ్రిటన్ లాంటి దేశాల్లో 18 ఏళ్లకే పోటీ చేసే హక్కు కల్పించారని, సింగపూర్‌లో 21ఏళ్ల కే పోటీ చేసి, ప్రధాన మంత్రి కావొచ్చని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో చేసి పంపే తీర్మానం పార్లమెంటులో రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో ఈ బిల్లును ఆమోదిం చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మా ఖాతాలో వేసుకోదల్చుకోలేదు..

యువ మిత్రులు, జెన్ జీ అన్నదమ్ముళ్ల మొఖాల్లో విజయ దరహాసం 'నాకు కనిపిస్తోంది' అని, కానీ ఇది సరిపోదన్నారు. జన్ జీ యువత 58 ఇంచుల ఛాతీని ఓడించి విద్యా శాఖ మంత్రి రాజీనామా వరకు తెచ్చారని అభినందించారు. నీట్ పరీక్ష పత్రాలు లీక్ కావడంతో ఆత్మహ త్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదని, పోరాటంలో విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయలేద న్నారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షా నిర్వహణలో విఫలం కావడం వల్ల అనేక మంది విద్యార్థుల నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.రాహుల్ గాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, ఎంపీలు సభలో మరింత ఎక్కువ గళం ఎత్తుతారని తెలిపారు. విద్యార్థులపైన పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్, ఇందిరమ్మ సాక్షిగా వేలాది మంది జన్‌జీ యువత ఇక్కడికి తరలివచ్చారని చెప్పారు. ఇక్కడికి వచ్చిన వారంతా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాదని చెప్పారు.భారతదేశ యువత సాధించిన విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో రాసుకోదల్చుకోలేదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జన్‌జీ పోరాట ఫలితమని స్పష్టం చేశారు. పోరాటానికి ప్రధాని మోదీ తలవంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని, ఈ విజయం మీదని ప్రశంసించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సరిపెట్టుకోకుండా అక్రమ కేసులను తొలగించడానికి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు సాయం కోసం ఈ ర్యాలీ చేపట్టామని పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, మోదీ వైఫల్యాల పైన పోరాడుతామని వేలాది మంది అంబేద్కర్ సాక్షిగా వచ్చారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులంతా దిక్కులు పిక్కటిల్లేలా యువతకు మద్దతు ఇచ్చారని ప్రశంసించారు. జన్ జీ యువత విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రులుగా ఉంటే దేశం ముందుకు పోతుందని ఆకాంక్షించారు. కేంద్రంలో కూడా విద్యా మంత్రిగా జన్ జీ కి అవకాశం కల్పించడానికి తాను రాహుల్ గాంధీ, ఇండియా కూటమితో మాట్లాడుతానని స్పష్టం చేశారు.ప్రపంచానికి జన్ జీ గళం వినిపించాలని, ఆ దిశగా మేం పనిచేస్తామన్నారు. పార్లమెంటులో ఒక్క శాతం లోపే జన్ జీ ప్రాతినిధ్యం ఉందని, ముప్పు శాతం ఉన్న జెన్ జీలకు చట్టసభల్లో అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. మోదీని, కేంద్రాన్ని గుండె ధైర్యంతో ఎదిరించారని, లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని అభినందించారు. ఈ సునామీ ఇంతటితో ఆగవద్దని పిలుపునిచ్చారు.

## మార్పు తెలంగాణ నుంచే: పీసీసీ చీఫ్

విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచనందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ చరిష్మా తగ్గిందన్నారు. మోదీ చర్యలను ప్రపంపం ఖండించిందని విమర్శించారు. జెన్ జీ యువతకు చట్ట సభల్లో ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. 21 ఏళ్లకే చట్ట సభల్లో అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్..
# ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఇందిరమ్మ ఇళ్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్**
**040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**
**దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు**
**ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది**
**లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ**



హైదరాబాద్,జూలై25,

హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం హౌసింగ్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి ఎలాంటి అపోహలకు తావులేకుండా పూర్తి సమాచారం అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలు దళారులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఫోన్ చేసి అధికారిక సమాచారం పొందాలని సూచించారు. ఈ కాల్ సెంటర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో సమాచారం అందిస్తుందని తెలిపారు.

## దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు

దరఖాస్తు చేసుకునే సమయంలో కేవలం ఆధార్ నంబర్ ఉంటే సరిపోతుందని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ సమయంలో ఆ పత్రాలను సమర్పించవచ్చున్నారు. దరఖాస్తు సమయంలో రూ.10,000 ఈఎండీని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించాలని తెలిపారు. ఒకవేళ లాటరీలో ఇల్లు కేటాయించకపోతే, ఆ మొత్తం తిరిగి అదే ఖాతాకు జమ అవుతుందని భరోసా ఇచ్చారు.

## అర్హతలు, ప్రయోజనాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివసిస్తున్న వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని మంత్రి వివరించారు. దరఖాస్తుదారుడికి గానీ, కుటుంబ సభ్యులకు గానీ ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదన్నారు. సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1దీఎఖ ఫ్లాట్‌ను నిర్మిస్తున్నామని, దీని మార్కెట్ విలువ రూ.40-60 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుండగా, లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీంతో పాటు 20 నుంచి 25 గజాల అవిభాజ్య వాటా (ఖఈూ) స్థలాన్ని కూడా లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పొంగులేటి తెలిపారు. అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హుల సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వెనుక విదేశీ శక్తుల కుట్ర: రాజా సింగ్



**ఆందోళనల కోసం యువతకు డబ్బులిచ్చి విమానాల్లో తరలించారని ఆరోపణ**
**ఇది దేశ యువతను వాడుకునే కుట్రలో మొదటి అడుగని వ్యాఖ్య**
**సంబరాలు చేసుకుంటున్న యువత భవిష్యత్తులో నష్టపోతారని హెచ్చరిక**

హైదరాబాద్,జూలై25,

కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దురదృష్టకరమని, దీని వెనుక విదేశీ శక్తుల కుట్ర దాగి ఉందని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు. నీట్-యూజీ పరీక్షలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవడంతో ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంపై శనివారం రాజా సింగ్ ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు.జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు చేస్తున్న వారి వెనుక విదేశీ హస్తం ఉందని రాజా సింగ్ ఆరోపించారు. గతంలో నేపాల్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అనుసరించిన వ్యూహాలనే ఇక్కడ కూడా అమలు చేస్తున్నారని, యువతకు భారీగా నగదు చెల్లించి వివిధ రాష్ట్రాల నుంచి విమానాల్లో తరలించి మరీ నిరసనలు చేయిస్తున్నారని విమర్శించారు. భారత యువతను పావులుగా వాడుకుంటూ దేశంలో అశాంతిని రేకెత్తించేందుకు జరుగుతున్న తొలి ప్రయత్నం ఇదేనని ఆయన అభిప్రాయపడ్డారు.ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని రాజా సింగ్ గుర్తుచేశారు. పేపర్ లీకేజీలు అనేవి అనేక రాష్ట్రాల్లో జరుగుతుంటాయని, దానికి కేవలం కేంద్ర మంత్రిని లేదా ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సమంజసం కాదన్నారు. మంత్రి కార్యాలయంలో ఎంతో మంది అధికారులు విధుల్లో ఉంటారనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు.యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని, తద్వారా ఒక పెద్ద సమస్యను నివారించారని రాజా సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం సంబరాలు చేసుకుంటున్న యువత వాస్తవాలను గ్రహించాలని, వారిని ఉసిగొల్పుతున్న విదేశీ శక్తులు భవిష్యత్తులో దేశానికి, వారికి తీవ్ర నష్టం చేకూరుస్తాయని హెచ్చరించారు. ఈ నిరసనలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అసలు రంగు త్వరలోనే బయటపడుతుందని విమర్శించారు. పదవికి రాజీనామా చేసినప్పటికీ, ధర్మేంద్ర ప్రధాన్ ప్రతి భారతీయుడి హృదయంలో ఉంటారని రాజా సింగ్ స్పష్టం చేశారు.

# మెడికల్ కౌన్సిలింగ్‌లో బడుగులకు అన్యాయం



**జీవో 550 ప్రకారమే కౌన్సిలింగ్ నిర్వహించాలి**
**ఎంపీ ఆర్.కృష్ణయ్య**

ముషీరాబాద్, జూలై 25

నీట్-2026 అనంతరం ప్రారంభం కానున్న ఎంబీబీఎస్ మెడికల్ కౌన్సిలింగ్‌లో జీవో నెం.114 అమలు వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు.జీవో నెం.550 ప్రకారమే కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతూ శనివారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కొత్త విధానం వల్ల ప్రతి సంవత్సరం 300 నుంచి 400 మంది రిజర్వేషన్ వర్గాల విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లను కోల్పోతున్నారన్నారు.ఓపెన్ కేటగిరీలో మెరిట్ సాధించిన రిజర్వేషన్ అభ్యర్థులను రిజర్వేషన్ కోటాలో లెక్కించడం సుప్రీంకోర్టు తీర్పులు, మండల్ కమిషన్ సిఫార్సులు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధమని తెలిపారు. ఈ అంశంపై త్వరలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి పాత జీవో 550 అమలుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నీల వెంకటేష్, జి.అనంత య్య, సి.రాజేందర్, పృథ్వి గౌడ్ ఉన్నారు.

# కఠిన చట్టం తీసుకొస్తున్న ప్రధాని



**పేపర్ లీక్ చేస్తే 10 ఏళ్లు జైలు, రూ.15 కోట్లు జరిమానా**
**యూపీఏ చట్టాన్ని ఎందుకు తేలేదు**
**యువత భవిష్యత్తే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం**
**ప్రధాని మోదీకి తెలంగాణ బీజేపీ కృతజ్ఞతలు**

హైదరాబాద్, జూలై 25

పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2024లో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం - చట్టానికి సవరణ చేయబోతోందని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టబోతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. ప్రశ్నపత్రాలు లీకైతే బాధ్యులకు పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ.15 కోట్లు జరిమానా విధించబోతున్నట్లు పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులను కూడా ఏర్పాటు చేశారన్నారు.కఠిన చట్టాలను మోదీ తీసుకొస్తున్నారన్నారు. యువత భవిష్యత్తును కాపాడడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో పేపర్లు లీక్ అయినా ఇలాంటి చట్టాలు తీసుకురాలేదన్నారు. రాధాకృష్ణ కమిటీ సిఫార్సుల మేరకు ఎన్టీఏలో పలు సంస్కరణలు చేపట్టిందన్నారు. నిర్లక్ష్యంపై 47 మంది అధికారులను బదిలీ చేసిందన్నారు.

## ఈ చట్టం పరిధిలో ఆ సంస్థలు

ఈ చట్టం పరిధిలో యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే పరీక్షలతోపాటు కేంద్రం నిర్వహించే అన్ని ప్రజా పరీక్షలు ఉంటాయన్నా రు. విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడే దిశగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి మోదీకి బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కార్యాలయంలో సంత్ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకల్లో రాంచందర్ రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

హైదరాబాద్,జూలై25,

ఉన్నత చదువులు పూర్తిచేసి, విదేశాల్లో స్థిరపడి కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకున్న ఓ తెలుగు యువకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో విధి బలితీసుకుంది. అమెరికాలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు చెందిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, సరిగ్గా తన పుట్టినరోజు నాడే కన్నుమూయడం తీవ్ర విషాదాన్ని నింపింది.

## బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం:

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామానికి చెందిన రైతు దంపతులు గన్ను శ్రీనివాస్, విశ్వరూపల కుమారుడు నిత్యానందరెడ్డి. నాలుగేళ్ల క్రితం ఉన్నత విద్య (మాస్టర్స్) కోసం అమెరికా వెళ్లిన ఆయన, ప్రస్తుతం మిషిగన్ రాష్ట్రంలోని డెట్రాయిట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. గత శనివారం ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లిన సమయంలో నిత్యానందరెడ్డి ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం




**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**పదేపదే ధిక్కరణ పిటిషన్లు వచ్చినా తీరు మారలేదని వ్యాఖ్య**

**క్షమాపణ చెప్పి, భూవివాదంలో తలదూర్చబోమని హామీ ఇవ్వాలని ఆదేశం**

**ఏజీ కోరడంతోనే కస్టడీకి ఆదేశించలేదని ఘాటు వ్యాఖ్యలు**

**విచారణను జులై 27వ తేదీకి వాయిదా వేసిన న్యాయస్థానం**

**హైదరాబాద్,జూలై25,**

హైడ్రా (న్‌ణ=ూా) కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది.కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో (+ూ) ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కేసు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. కమిషనర్ నూతన అఫిడవిట్ దాఖలు చేసిన అనంతరం, అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపడంపై గతంలో ఇచ్చిన ఆదేశాలను పరిశీలిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు... శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం



**తిరుమల కొండపై కొనసాగుతున్న భక్తుల రద్దీ**

**సర్వదర్శనానికి సుమారు 24 గంటల సమయం**

**శిలాతోరణం వరకు విస్తరించిన క్యూలైన్లు**

**ఒక్కరోజే రూ. 4.98 కోట్ల హుండీ ఆదాయం**

**అమరావతి,జూలై25**

తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వారాంతం కావడంతో... శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు.నిన్న శుక్రవారం (జులై 24) ఒక్కరోజే 78,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.98 కోట్లుగా నమోదైంది. శ్రీవారికి 38,018 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టీటీడీ లడ్డూ విక్రయాల ద్వారా 4.37 లక్షల లడ్డూలను భక్తులకు అందజేసింది. అదేవిధంగా, అన్నప్రసాద కేంద్రాల్లో 2.87 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండపై ఉన్న వైద్య కేంద్రాల్లో 3,682 మందికి వైద్య సేవలు అందించారు.రేపు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల యాత్రకు వచ్చే భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు.

# రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం**


**కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య**

**హైదరాబాద్,జూలై25,**



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో పావురాల బెడద..



**హైదరాబాద్‌లో పావురాల బెడదతో సేఫ్టీ నెట్లు, బర్డ్ స్పైక్‌లకు గిరాకీ**

**పావురాల రెట్టల వల్ల శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని వైద్యుల హెచ్చరిక**

**ఆస్తులకు నష్టం, పరిశుభ్రత లోపం కూడా ప్రధాన కారణాలు**

**పావురాలకు మేత వేయడంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం**

**హైదరాబాద్,జూలై25,**

హైదరాబాద్‌లో పావురాల సంఖ్య అసాధారణంగా పెరుగుతుండటంతో, వాటి వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యల నివారణకు నగరవాసులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నివాస గృహాలు, వాణిజ్య సముదాయాల యజమానులు తమ బాల్కనీలు, కిటికీలకు పక్షుల నుంచి రక్షణ కల్పించే సేఫ్టీ నెట్లు, బర్డ్ స్పైక్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనివల్ల మార్కెట్లో వీటికి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది.గత ఏడాదితో పోలిస్తే ఈసారి సేఫ్టీ నెట్ల విక్రయాలు దాదాపు 40 నుంచి 50 శాతం వరకు పెరిగాయని సికింద్రాబాద్‌కు చెందిన ఒక డీలర్ పేర్కొన్నారు. కేవలం అపార్ట్‌మెంట్ల వాసులే కాకుండా కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, రెస్టారెంట్ల యజమానులు కూడా వీటిని కొనుగోలు చేస్తున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా బాల్కనీలు, టెర్రస్‌ల వంటి విశాలమైన ప్రదేశాల కోసం 'హెచ్‌డీపీఈ' నెట్లను, ఏసీ యూనిట్లు, కిటికీ అంచుల వంటి పరిమిత ప్రదేశాల కోసం బర్డ్ స్పైక్‌లను వినియోగదారులు అధికంగా ఎంచుకుంటున్నారు.పావురాల వ్యర్థాల (రెట్టల) వల్ల తీవ్రమైన ఆరోగ్య ముప్పు పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండిన వ్యర్థాల నుంచి వెలువడే ఫంగల్ ఇన్ఫెక్షన్ల కారణంగా శ్వాసకోశ అలర్జీలు, హైపర్‌సెన్సిటివిటీ న్యూమోనైటిస్ వంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీటితో పాటు పావురాల వ్యర్థాల్లో ఉండే ఆమ్ల గుణాలు భవనాల పెయింట్, లోహపు భాగాలను దెబ్బతీస్తుండగా, పక్షుల గూళ్ల వల్ల డ్రైనేజీ పైపులు అడ్డుపడుతున్నాయి.ఈ సమస్య ఇటీవల తెలంగాణ హైకోర్టు దృష్టికి కూడా చేరింది. బహిరంగ ప్రదేశాల్లో పావురాలకు మేత వేయడాన్ని నియంత్రించాలని కోరుతూ ముషీరాబాద్‌కు చెందిన డాక్టర్ రాధేశ్యామ్ తపాడియా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం, పావురాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై మూడు వారాల్లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీని ఆదేశించింది. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో ఈ సమస్య భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని, తద్వారా రక్షణ నెట్లకు గిరాకీ స్థిరంగా కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


# విద్యార్థి నేత నుంచి కేంద్ర మంత్రిగా.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన కిషన్ రెడ్డి

**కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**విద్యార్థి ఉద్యమాల నుంచి అంకితభావంతో ప్రజా సేవకు వచ్చారన్న కిషన్ రెడ్డి**

**యువత ఆకాంక్షలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకున్న నేత అని వ్యాఖ్య**

**హైదరాబాద్,జూలై25,**



కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన తన స్పందనను తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ, దశాబ్దాల పాటు ప్రజా సేవకు అంకితమైన ధర్మేంద్ర ప్రధాన్ యువత ఆశయాలు, ఆకాంక్షలకు ఎల్లప్పుడూ చేరువగా ఉన్నారని కొనియాడారు.విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ధర్మేంద్ర ప్రధాన్, యువత ఎదుర్కొనే సమస్యలతో పాటు విద్య ద్వారా వచ్చే పరివర్తనపై క్షేత్రస్థాయిలో లోతైన అవగాహన కలిగి ఉన్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అనుభవంతోనే ఆయన విద్యాశాఖ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని అభిప్రాయపడ్డారు. విద్యారంగంలోని క్లిష్టమైన సవాళ్లను సమన్వయం చేస్తూనే, విద్య అభ్యాసన శక్తిపై పూర్తి విశ్వాసంతో ఆయన పనిచేశారని గుర్తుచేసుకున్నారు.భారతదేశ విద్యారంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ విద్యార్థుల సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత, జాతి నిర్మాణంలో ఆయన అందించిన అమూల్యమైన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రశంసించారు. కేంద్ర మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ అందించిన అంకితభావంతో కూడిన సేవలకు కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# చెర్వుగట్టు లక్ష్మీనరసింహస్వామి గుట్టకింద భారీ అగ్నిప్రమాదం!

**నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలో అర్ధరాత్రి వేళ ఘటన**

**17 దుకాణాలు, 15 తోపుడు బండ్లు దహనం**

**పేలిన రెండు సిలిండర్లు, కాలి బూడిదైన పంచాయతీ ఫైళ్లు**

**3 ఫైర్ ఇంజిన్లతో మంటలు అదుపు చేసిన సిబ్బంది**

**రూ. 2.5 కోట్ల ఆస్తి నష్టం!**

**హైదరాబాద్,జూలై25**

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామివారి ఆలయ గుట్ట కింద ఉన్న ఓ దుకాణంలో చెలరేగిన మంటలు క్షణాల్లోనే భారీగా ఎగసిపడ్డాయి. పక్కనే ఉన్న17 దుకాణాలు, 15 తోపుడు బండ్లను బూడిద చేశాయి. మంటల ధాటికి దుకాణాల్లో ఉన్న రెండు గ్యాస్ సిలిండర్లు బాంబుల్లా పేలడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. అగ్నికీలలు పక్కనే ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి సైతం విస్తరించాయి. దీంతో అందులో ఉన్న కీలక ఫైళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక యంత్రాంగం రంగంలోకి దిగింది. మూడు ఫైర్ ఇంజిన్లతో సిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ దుర్ఘటనలో దాదాపు రూ. 2.5 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని సర్పంచ్ వెల్లడించారు. ప్రమాదం అర్ధరాత్రి జరగడం, దుకాణాల్లో వ్యాపారులు ఎవరూ పడుకోకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

# మలబద్ధకం సమస్యకు ఇదే బెస్ట్!

**మలబద్ధకం నివారణకు బొప్పాయి ఉత్తమమైన పండు**
**చిలగడదుంప, ఖప్లీ గోధుమ పిండితో మంచి ఫలితం**
**జీర్ణక్రియను సులభం చేసే అవిసె గింజలు, బాదం**
**ఫైబర్ ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు నీరు తాగడం ముఖ్యం**
**ఇవి పోషకాహార నిపుణురాలు సోనియా నారంగ్ సూచనలు**



ప్రస్తుత జీవనశైలిలో చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్య మలబద్ధకం. దీని నుంచి బయటపడటానికి సహజమైన మార్గాల కోసం చూసేవారికి ప్రముఖ పోషకాహార నిపుణురాలు సోనియా నారంగ్ కొన్ని కీలకమైన సూచనలు చేశారు. మలబద్ధకాన్ని ఎదుర్కోవడానికి ఉత్తమమైన పండు 'బొప్పాయి' అని ఆమె స్పష్టం చేశారు. బొప్పాయిలో ఉండే 'పపైన్' అనే ఎంజైమ్, ప్రొటీన్లను సులభంగా విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందని వివరించారు. ఈ మేరకు హిందూస్థాన్ టైమ్స్ ఓ కథనం వెలువరించింది. బొప్పాయితో పాటు జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచే మరికొన్ని ఆహార పదార్థాలను కూడా ఆమె సిఫార్సు చేశారు. వాటిలో కొన్ని:

**కూరగాయ:**

చిలగడదుంప. ఇందులో ఉండే అధిక ఫైబర్, నీటి శాతం మలాన్ని తేలికగా ముందుకు కదిలేలా చేస్తుంది.

పిండి: ఖప్లీ (ఎమ్మర్) గోధుమ పిండి. పొట్టుతో ఉండటం వల్ల ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది.

**గింజలు:**

అవిసె గింజలు. ఇవి పేగుల్లో కదలికలను సులభతరం చేస్తాయి.

**నట్స్:**

బాదం పప్పులు. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం జీర్ణాశయ కండరాలకు విశ్రాంతినిస్తాయి. అయితే, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకున్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యమని సోనియా నారంగ్ నొక్కిచెప్పారు. నీరు సరిగ్గా తీసుకోకపోతే మలబద్ధకం సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సూచనలు కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమేనని, దీర్ఘకాలంగా ఈ సమస్యతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు.

# వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు ఇవే!

**వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలపై నిపుణుల సూచనలు**
**విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, నిమ్మ వంటి పండ్లను తినాలని సలహా**
**వెల్లుల్లి, అల్లం, ఆకుకూరలు ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడతాయని వెల్లడి**
**తేమ వాతావరణంలో వచ్చే వ్యాధుల నుంచి ఈ ఆహారాలు రక్షణ కల్పిస్తాయని నివేదిక**
**వేడిగా వండిన ఆహారం తినడం, పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమని సూచన**



వర్షాకాలం ప్రారంభంతో వాతావరణంలో తేమ శాతం పెరిగి, ఇన్ఫెక్షన్లు ప్రబలే ప్రమాదం అధికమవుతుంది. ఈ సీజనల్ వ్యాధుల బారి నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించే కొన్ని ప్రత్యేక ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా శరీరం సహజ రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవచ్చని వారు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడే పలు ముఖ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో విటమిన్-సి పుష్కలంగా ఉండే నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి సిట్రస్ జాతి పండ్లు అగ్రస్థానంలో నిలుస్తాయి. ఇవి శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్లపై పోరాడే శక్తిని అందిస్తాయి. ప్రతిరోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం సేవించడం ఆరోగ్యానికి ఎంతో మేలని నిపుణులు సలహా ఇస్తున్నారు. వీటితో పాటు వెల్లుల్లి, అల్లం, ఆకుకూరలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వెల్లుల్లిలోని 'అల్లిసిన్' అనే సమ్మేళనం అద్భుతమైన యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అల్లం జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూర వంటి ఆకుకూరల్లో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే నట్స్, విత్తనాలు, తేనె వంటివి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ జలుబు, దగ్గు వంటి సమస్యలను నివారిస్తాయి. వర్షాకాలంలో సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి, పచ్చి కూరగాయలకు దూరంగా ఉండి, ఇంట్లో తాజాగా వండిన వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహార నియమాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండవచ్చని స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సూచనలు కేవలం ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మాత్రమేనని, ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టొచ్చా? సైన్స్ ఏం చెబుతోందంటే..!



ఉదయం బ్రేక్‌ఫాస్ట్ నుంచి రాత్రి భోజనం వరకు గుడ్లు చాలా మంది ఆహారంలో భాగమయ్యాయి. అయితే ఒక సందేహం మాత్రం ఎప్పుడూ ఉంటుంది.. గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టాలా? లేక బయట ఉంచినా సరిపోతుందా? కొందరు ఎప్పుడూ ఫ్రిజ్‌లోనే నిల్వ చేస్తే.. మరికొందరు గది ఉష్ణోగ్రతలో ఉంచుతారు. మరి ఇందులో సరైన పద్ధతి ఏది? శాస్త్రవేత్తలు ఏమంటున్నారు? 2021లో 'ఫ్రాంటియర్స్ ఇన్ మైక్రోబయాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. గుడ్లను 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో కొన్ని రోజులు ఉంచితే సాల్మొనెల్లా టైఫిమ్యూరియం అనే బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉంది. అదే ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే ఆ బ్యాక్టీరియా పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. అంటే గుడ్ల భద్రత, తాజాగా ఉండటంలో ఉష్ణోగ్రత కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

**కొన్ని దేశాల్లో తప్పనిసరి?**

అమెరికా వంటి దేశాల్లో మార్కెట్‌లోకి వచ్చే ముందు గుడ్లను ప్రత్యేకంగా కడిగి శుభ్రం చేస్తారు. దీంతో వాటి పెంకుపై ఉండే సహజ రక్షణ పొర (క్యూటికల్) తొలగిపోతుంది. అది లేకపోవడంతో బ్యాక్టీరియా లోపలికి ప్రవేశించే ప్రమాదం పెరుగుతుంది. అందుకే అక్కడ గుడ్లను 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలోనే నిల్వ చేయాలని అమెరికా వ్యవసాయ శాఖ సూచిస్తోంది.

**యూరప్, ఆసియా దేశాల్లో పరిస్థితి భిన్నం**

యూరప్, ఆసియాలోని చాలా దేశాల్లో గుడ్లను కడగకుండా విక్రయిస్తారు. దీంతో వాటి సహజ రక్షణ పొర అలాగే ఉంటుంది. అందువల్ల సాధారణంగా ఫ్రిజ్‌లో పెట్టాల్సిన అవసరం ఉండదు. అయితే చల్లని, పొడి ప్రదేశంలోనే నిల్వ చేయాలి. భారత్ వంటి వేడి, తేమ ఎక్కువగా ఉండే దేశాల్లో మాత్రం ఫ్రిజ్‌లో ఉంచితే గుడ్లు ఎక్కువకాలం తాజాగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

**బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించేది ఫ్రిజ్**

ఎక్కువ ఉష్ణోగ్రతలో సాల్మొనెల్లా ఎంటెరిటిడిస్ వంటి బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. గుడ్లను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల ఈ పెరుగుదల మందగిస్తుంది. అయితే తరచూ ఫ్రిజ్‌లో పెట్టడం, బయటకు తీయడం మంచిది కాదు. ఇలా చేస్తే గుడ్లపై తేమ ఏర్పడి బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు పెరుగుతాయి. అందుకే ఒకే ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం అత్యంత ముఖ్యం.


**ఇంట్లో గుడ్లను ఎలా నిల్వ చేయాలి?**

సూపర్‌మార్కెట్‌లో ఫ్రిజ్‌లో ఉంచిన గుడ్లను కొనుగోలు చేస్తే ఇంటికొచ్చిన తర్వాత కూడా ఫ్రిజ్‌లోనే పెట్టాలి. వాటిని ఫ్రిజ్ డోర్‌లో కాకుండా లోపలి షెల్ఫ్‌లో అసలు కార్టన్‌తోనే ఉంచడం మంచిది. ఎందుకంటే డోర్ తరచూ తెరవడం వల్ల అక్కడ ఉష్ణోగ్రత మారుతూ ఉంటుంది. స్థానికంగా లభించే కడగని గుడ్లను చల్లని వాతావరణంలో వారం రోజుల వరకు బయట ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు నిల్వ చేయాలంటే ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది.

**ఫ్రిజ్‌లో పెడితే రుచి మారుతుందా?**

గుడ్లను ఫ్రిజ్‌లో ఉంచితే వాటి రుచి లేదా పోషక విలువలు మారిపోతాయనే అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల గుడ్లు ఎక్కువకాలం తాజాగా ఉండటమే తప్ప వాటి రుచి లేదా పోషకాలు తగ్గవని నిపుణులు చెబుతున్నారు.

# కిడ్నీలో రాళ్ల సమస్య?.. ఈ పండ్లు మీ డైట్‌లో చేర్చుకోండి!





**కిడ్నీలో రాళ్ల సమస్యను ఆహార నియమాలతో తగ్గించుకోవచ్చని నిపుణుల సూచన**
**నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు రాళ్లు ఏర్పడకుండా నివారిస్తాయని వెల్లడి**
**పుచ్చకాయ వంటివి శరీరానికి నీటిని అందించి రాళ్లను కరిగిస్తాయంటున్న నిపుణులు**
**యాపిల్, బేరి, బొప్పాయి వంటి పండ్లు కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచన**
**ఈ పండ్లు కేవలం నివారణకేనని, వైద్యుడి సలహా తప్పనిసరి అని హెచ్చరిక**

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీలో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్య పెరుగుతున్న నేపథ్యంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ఆరోగ్య నిపుణులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదులో నీరు తాగడంతో పాటు కొన్ని పండ్ల వినియోగం రాళ్లు మళ్లీ మళ్లీ ఏర్పడే ప్రమాదాన్ని నివారిస్తుందని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

**కిడ్నీలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి?**

సాధారణంగా కిడ్నీలో రాళ్లు కాల్షియం ఆక్సలేట్ లేదా యూరిక్ యాసిడ్ వంటి ఖనిజ లవణాలు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి మూత్రపిండాల్లో లేదా మూత్ర నాళాల్లో ఏర్పడి తీవ్రమైన నొప్పిని, ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఈ సమస్యకు జన్యుపరమైన కారణాలు ఉన్నప్పటికీ, సరైన ఆహార నియమాలు పాటించకపోవడం, తగినంత నీరు తాగకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అయితే, కొన్ని ప్రత్యేకమైన పండ్లను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**సిట్రస్ పండ్ల ప్రయోజనాలు**

నిమ్మ, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ జాతి పండ్లు కిడ్నీలో రాళ్ల నివారణకు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో 'సిట్రేట్' అనే రసాయనం అధికంగా ఉంటుంది. ఇది మూత్రంలోని కాల్షియంతో కలిసిపోయి, అది స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అలాగే, మూత్రం జూం స్థాయులని పెంచి రాళ్లు ఏర్పడటానికి ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. ముఖ్యంగా రోజూ నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగడం చాలా సులభమైన, ప్రభావవంతమైన మార్గమని వైద్యులు సూచిస్తున్నారు. నారింజ పండ్లలో కూడా సిట్రేట్‌తో పాటు విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అయితే, వీటిలో సహజ చక్కెరలు ఉంటాయి కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది.

**శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే పండ్లు**

పుచ్చకాయ, కర్బూజ వంటి పండ్లలో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరానికి కావాల్సిన ద్రవాలు అంది, మూత్రం ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా మూత్రపిండాల్లోని ఖనిజ లవణాలు పలుచబడి, సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ఇది రాళ్లు ఏర్పడే ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. ఈ పండ్లలో సోడియం శాతం కూడా తక్కువగా ఉండటం వల్ల కిడ్నీల మొత్తం పనితీరుకు మేలు జరుగుతుంది.

**ఇతర మేలు చేసే పండ్లు**

యాపిల్, బేరి వంటి పండ్లలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో 'ఆక్సలేట్' స్థాయులు చాలా తక్కువగా ఉంటాయి. కాల్షియం ఆక్సలేట్ రాళ్లతో బాధపడేవారికి ఈ పండ్లు సురక్షితమైనవి. బొప్పాయి కూడా అధిక నీటిశాతంతో పాటు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. ఇది కూడా కిడ్నీలకు స్నేహపూర్వకమైన ఆహారంగా పరిగణించబడుతుంది. అయితే, ఆహారంలో మార్పులు చేసుకునే ముందు ముఖ్యంగా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సలహా పాటించడం అత్యవసరం. ఈ పండ్లు కేవలం నివారణకు, ప్రమాదాన్ని తగ్గించడానికి మాత్రమేనని, ఇప్పటికే ఉన్న సమస్యకు వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్న మాట.

# రాగి రోజూ తినడం మంచిదేనా? నిపుణులు చెబుతున్న నిజం ఇదే!

రాగి పోషకాలతో నిండిన ఆరోగ్యకరమైన చిరుధాన్యాల్లో ఒకటి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫైబర్, మెగ్నీషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉండేందుకు, రక్తహీనత తగ్గించేందుకు, రక్తంలో చక్కెర స్థాయుల నియంత్రణకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారూ రాగిని ఎక్కువగా ఆహారంలో చేర్చుకుంటున్నారు. అయితే రోజూ రాగినే ప్రధాన ఆహారంగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. గోధుమలు, బియ్యం, ఇతర చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరమని చెబుతున్నారు. రాగిలో కూడా కార్బోహైడ్రేట్లు ఉండటంతో పరిమిత మోతాదులోనే తీసుకోవాలని సూచిస్తున్నారు.



# మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా.. పెళ్లికి కూడా తొందరలేదు

సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఆ డైరెక్టర్ల కథకు ఓకే చెప్పిందా?



దర్శక ద్వయం రాజ్, డీకేలలో ఒకరైన రాజ్ నిడిమోరు 'మా ఇంటి బంగారం' సినిమాకు కథ అందించి వంద కోట్ల విజయాన్ని అందుకున్నారు. తెలుగులో మహిళా ప్రధాన చిత్రానికి వందకోట్లు రావడం ఇదే ప్రథమం. ఈ జోష్‌ని ఇలాగే కొనసాగిస్తూ, తన మిత్రుడు కృష్ణ దాసరి(డీకే)తో కలిసి రాజ్ నిడియోరు మరో లేడీఓరియెంటెడ్ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.దర్శక ద్వయం రాజ్, డీకేలలో ఒకరైన రాజ్ నిడిమోరు 'మా ఇంటి బంగారం' సినిమాకు కథ అందించి వంద కోట్ల విజయాన్ని అందుకున్నారు. తెలుగులో మహిళా ప్రధాన చిత్రానికి వందకోట్లు రావడం ఇదే ప్రథమం. ఈ జోష్‌ని ఇలాగే కొనసాగిస్తూ, తన మిత్రుడు కృష్ణ దాసరి(డీకే)తో కలిసి రాజ్ నిడియోరు మరో లేడీఓరియెంటెడ్ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఈ సారి వీరి కథకు నాయికగా రష్మిక మందన్నను ఎంచుకున్నారట

# రూ.40 కోట్ల విల్లా కొనుగోలు చేసిన నయనతార..



దక్షిణాది చిత్ర పరిశ్రమలో 'లేడీ సూపర్ స్టార్'గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నయనతార మరోసారి వార్తల్లో నిలిచారు. రెండు దశాబ్దాలకు పైగా సినీ ప్రయాణంలో హీరోయిన్‌గా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకుంటూ, కథకు ప్రాధాన్యమున్న సినిమాలను ఎంచుకుంటూ వరుస విజయాలను అందుకుంటున్న ఆమె.. ఇప్పుడు చెన్నైలో అత్యంత విలాసవంతమైన ప్రాంతంలో భారీ విలువైన విల్లాను కొనుగోలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నైలోని ప్రముఖ ప్రాంతమైన పోయెస్ గార్డెన్‌లో నయనతార కొత్త లగ్జరీ విల్లాను సొంతం చేసుకున్నారని తమిళ సినీ వర్గాలు చెబుతున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్, హీరో ధనుష్‌తో పాటు పలువురు ప్రముఖులు నివసించే ఈ హై-సెక్యూరిటీ ప్రాంతంలో కొనుగోలు చేసిన ఈ విల్లా విలువ సుమారు రూ.40 కోట్లు ఉంటుందని ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం అదే ప్రాంతంలో నివసిస్తున్న నయనతార, త్వరలోనే భర్త విఘ్నేశ్ శివన్, పిల్లలతో కలిసి ఈ కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేయనున్నట్లు సమాచారం. సినీ పరిశ్రమలో 20 ఏళ్లకు పైగా కొనసాగుతున్న నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.15 కోట్ల వరకు పారితోషికం అందుకుంటూ, దక్షిణాదిలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోయిన్‌గా కొనసాగుతున్నారు. కథల ఎంపికలో చూపించే ప్రత్యేక శ్రద్ధ, నటనలోని వైవిధ్యం ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'కహానీ-3'లో యామిగౌతమ్

ఆర్టికల్ 370' చిత్రానికిగాను ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది కథానాయిక యామిగౌతమ్. తాజాగా ఆమె పాపులర్ బాలీవుడ్ ఫ్రాంఛైజీ 'కహానీ' మూడో భాగంలో నాయికగా ఖరారైంది. సుజయ్‌ఘోష్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఫ్రాంఛైజీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలందుకుంది.



# అఖిల్‌కు అమెరికా పౌరసత్వం.. త్వరలో భారతీయుడిని అవుతానన్న హీరో

అక్కినేని అఖిల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాలనటుడిగా సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. తాజాగా విడుదలైన 'లెనిన్' సినిమాతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న అఖిల్ ఇప్పుడు మరో కారణంతో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న అఖిల్ తన పౌరసత్వంపై తొలిసారిగా స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం తాను అమెరికా పౌరుడినేనని, అయితే త్వరలోనే భారతీయ పౌరసత్వాన్ని స్వీకరించనున్నట్లు వెల్లడించారు.అఖిల్ 1994 ఏప్రిల్ 8న అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం సాన్ జోస్ నగరంలో జన్మించారు. అక్కడి చట్టాల ప్రకారం అమెరికాలో జన్మించిన కారణంగా ఆయనకు అమెరికా పౌరసత్వం లభించింది. ప్రస్తుతం ఆయన వద్ద అమెరికా పాస్‌పోర్ట్ కూడా ఉంది. అయితే చిన్నప్పటి నుంచే భారతదేశంలో పెరిగిన అఖిల్ తన విద్యలో ఎక్కువ భాగాన్ని హైదరాబాద్‌లో పూర్తి చేశారు. అనంతరం ఆస్ట్రేలియాలో చదివి, నటనపై ఆసక్తితో అమెరికాలోని న్యూయార్క్‌లో యాక్టింగ్‌లో ప్రత్యేక శిక్షణ పొందారు. అయితే తాజా ఇంటర్వ్యూలో "మీరు అమెరికన్ సిటిజనా? లేక ఇండియన్ సిటిజనా?" అనే ప్రశ్నకు అఖిల్ ఆసక్తికరంగా స్పందించారు. "ప్రస్తుతం నేను అమెరికా పౌరుడిని. నా దగ్గర అమెరికా పాస్‌పోర్ట్ ఉంది. అయితే ఆ పౌరసత్వాన్ని వదులుకునే ప్రక్రియలో ఉన్నాను.ఇంకొన్ని నెలల్లో పూర్తిగా భారతీయ పౌరుడిని అవుతాను. ఏ దేశం పౌరసత్వం



ఉన్నా నా మనసు మాత్రం ఎప్పుడూ భారతదేశానిదే. నేను ఇండియన్... మేరా భారత్ మహాన్" అంటూ తన దేశభక్తిని వ్యక్తం చేశారు.అఖిల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభిమానులు కూడా ఆయన నిర్ణయాన్ని ప్రశంసిస్తూ స్పందిస్తున్నారు. ఇక సినీ కెరీర్ విషయానికి వస్తే.. బాలనటుడిగా 'సిసింద్రీ' సినిమాతో ప్రేక్షకులను అలరించిన అఖిల్, ఆ తర్వాత 'మనం' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. 2015లో 'అఖిల్' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన ఆయన, 'హలో', 'మిస్టర్ మజ్ను', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', 'ఏజెంట్' వంటి చిత్రాల్లో నటించారు. తాజాగా విడుదలైన 'లెనిన్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి తన కెరీర్‌లోనే అత్యుత్తమ హిట్‌ను ఖాతాలో వేసుకున్నారు.

# లేడీ ఓరియంటెడ్ మూవీకి గ్రీన్‌సిగ్నల్!

దక్షిణాది స్టార్ బ్యూటీ సాయిపల్లవి ఇటీవలే బాలీవుడ్‌లో 'ఏక్ దిన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ రొమాంటిక్ డ్రామాలో జునైద్ ఖాన్ సరసన కనిపించగా, ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ఇదిలావుంటే, సాయిపల్లవి ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ మైథాలాజికల్ ప్రాజెక్టు 'రామాయణ'లో సీతాదేవి పాత్రలో నటిస్తోంది. ఇటీవలే ధనుష్ 'ఓం' చిత్రంలో ఓ హీరోయిన్‌గా ఎంపికైంది.ఇంకా సాయిపల్లవి ఖాతాలో కొత్తగా మరో రెండు ప్రాజెక్టులు చేరినట్టు తెలుస్తోంది. అందులో ఒకటి దిగ్గజ దర్శకుడు మణిరత్నం, తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి కాంబో ప్రాజెక్ట్. ఈ రొమాంటిక్ డ్రామాలో విజయ్ సేతుపతి సరసన కనిపించనుంది సాయిపల్లవి. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో ఈ చిత్రం త్వరలో పట్టాలెక్కనుంది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభిస్తారని, ఆ తర్వాత పుదుచ్చేరి వంటి పలు ప్రాంతాల్లో చిత్రీకరణ జరపనున్నారని సమాచారం. దీంతోపాటు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. సాయిపల్లవి మరో లేడీ ఓరియెంటెడ్ చిత్రంతో



అలరించనుంది. దర్శకుడు కిషోర్ తిరుమల ఒక శక్తిమతమైన కథాంశంతో ఈ సినిమాను మహిళా ప్రాధాన్య చిత్రంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారని టాక్.ఈ సినిమా కోసం సాయి పల్లవి పేరును పరిశీలిస్తున్నారని, ఇప్పటికే ఆమె కథ వినడం కూడా జరిగిందనేది ఫిలింనగర్ సర్కిళ్లలో వినవస్తున్న టాక్. ఫీల్ గుడ్ డ్రామాలు, భావోద్వేగాల మేళవింపుతో సినిమాలు తీసే దర్శకుడు కిషోర్ తిరుమల, ఈసారి తన మూస పద్ధతిని పక్కన పెట్టి ఇప్పుడు పూర్తిగా కథానాయిక చుట్టూ తిరిగే ఒక మంచి కథను రాసుకున్నారట. ఈ కథకు సాయిపల్లవి అయితేనే పూర్తి న్యాయం జరుగుతుందని భావించి ఆమెను కలిసినట్లు సమాచారం.